


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం 3 నవంబరు 2024


# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి
- రైస్ మిల్లుల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు
- ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



మిగతా 4లో

# సమగ్రమైన కులగణన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు



మిగతా 5లో

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

- బస్తాకు 40 కిలోల కంటే ఎక్కువ తక్కువ వెయ్యొద్దు.
- ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ.
- సీరియల్ ప్రకారం రైతుల ధాన్యం కొనుగోలు చేయాలి.
- రైతులు ధాన్యం తూర్పార పట్టేలా చర్యలు చేపట్టాలి.
- రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న కలెక్టర్.



మిగతా 8లో

# మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ ఆకస్మిక తనిఖీ

- జిల్లా ఎస్.పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్



మిగతా 5లో

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మిగతా 8లో

# మనోహరాబాద్ లో ఘోర రోడ్డు ప్రమాదం



మిగతా 8లో

# బిహార్ కూలి శవం తరలించేందుకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

పాపన్నపేట మేజర్ న్యూస్: క్షణికావేశంతో ఆత్మహత్య చేసుకున్న బీహార్ కూలీ శవాన్ని స్వంత గ్రామం తరలించేందుకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు రూ.25 వేల ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. బీహార్ రాష్ట్రం,మధ్యపూర్ జిల్లా ,పార్వతీపూర్ గ్రామానికి చెందిన ముఖేష్ (38) వనుల నిమిత్తం పాపన్నపేట మండలం డాక్యా తండాకు వచ్చాడు. అక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రంలో పని చేస్తున్నాడు. శనివారం మద్యాహ్నం బీహార్ లో ఉన్న భార్యతో సెల్ ఫోన్లో మాట్లాడుతుండగా, మాటా మాటా పెరిగి తీవ్ర ఆవేశానికి లోనయ్యాడు. వెంటనే అక్కడి నుండి వరుగెత్తి సమీపంలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకున్నాడు. తోటి వారు వెళ్ళే నరికి మ-రణించాడు. చేతిలో చిల్లి గవ్వ లేని ,సహచరులు,శవాన్ని అతని కుటుంబీకులకు ఎలా అప్ప జెప్పాలో తెలియక సతమతమవుతున్న విషయాన్ని తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మండల



శాఖ అధ్యక్షులు గోవింద్ నాయక్, మాజీ ఎంపిటిసి రాము,హీరాలాల్,ప్రేం, ఖలీం తదితరులు సంఘటనా స్థలికి చేరుకొని,ఎమ్మెల్యే మైనం పల్లె రోహిత్కు విషాయన్ని తెలిపారు. స్పందించిన ఆయన శవాన్ని స్వగ్రామం తరలించేందుకు వెంటనే రూ.25 వేలు అందజేశారు. ముఖేష్ కు భార్య నలుగురు ఆడపిల్లలు, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.

# నీలంమధు ను ఘనంగా సన్మానించిన పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ భవనము నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి , రాజకీయ మరియు కుల ఘనణ సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ అయిన నీలం మధు ముదిరాజ్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మరియు వారి కుల బంధువులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ నవంబర్ 6వ తేది నుండి తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే ఇంటింటి సర్వేకు మన ప్రభుత్వం 56 కాలమ్స్ నకు సంబంధించిన వివరాలను పొందుపరిచిందని, వాటికి కచ్చితంగా మన మందరం సమాధానం ఇస్తూ ఇట్టి సర్వేను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది. ముఖ్య విషయ ఏమంటే ముదిరాజ్ బంధువులందరూ తమ పేరుపక్కన ముదిరాజ్ అని వివరంగా రాయించాలని , అప్పుడే మన రాష్ట్రంలో ముదిరాజుల సంఖ్య కచ్చితంగా తెలుస్తుందని పులిమామిడి రాజు విజ్ఞప్తి చేశారు. దీని ప్రకారంగానే మనకు రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో ముదిరాజులకు రిజర్వేషన్ లభిస్తుందని తెలియపరిచారు. కావున ప్రతి ఒక్కరూ ఇట్టి సర్వేకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తదుపరి ఇంత చక్కటి బీసీ కులగణన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకుగాను సిఎం రేవంత్ రెడ్డికి పత్రికా ముఖంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, సదాశివపేటకు సంబంధించిన ముదిరాజులు మాజీ కౌన్సిలర్ పట్నం సుభాష్, నల్ల శంకర్, రఘు, సంగారెడ్డి ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, తిర్మల్, జనార్ధన్, కోత్లాపూర్ శ్రీనివాస్, రామ కృష్ణ, రాములు మరియు పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# వీలైనంత తొందరగా ధాన్యం దిగుమతి ప్రారంభించాలి

## రైస్ మిల్లర్లకు కలెక్టర్ ఆదేశాలు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ...బ్యాంక్ గ్యారంటీ మరియు అండర్ టేకింగ్అందజేసి వీలైనంత తొందరగా ధాన్యం దిగుమతి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ మిల్లర్లకు సూచించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో రైస్ మిల్లర్స్ తో కలెక్టర్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైసు మిల్లర్లతో జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు మరియు దిగుమతి పై తగు సూచనలు సలహాలు జారీ చేశారు. జిల్లాలో ధాన్యం కోతలు ప్రారంభం అయ్యి, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన దృష్ట్యా జిల్లాలోని మిల్లర్లు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించి బ్యాంక్ గ్యారంటీ మరియు అండర్ టేకింగ్ అందజేయాలని సూచించారు. జిల్లాలో రైతుల ధాన్యం వచ్చి ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నదని, ఆకల వర్షాలు కూడా రైతులపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున జిల్లాలోని మిల్లర్లు త్వరితగతిన బ్యాంక్ గ్యారంటీ మరియు అండర్ టేకింగ్అందజేసి వీలైనంత తొందరగా



ధాన్యం దిగుమతి ప్రారంభించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నాగేశ్ , జిల్లా మేనేజర్ హరి కృష్ణ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సురేశ్ రెడ్డి మరియు మిల్లర్లు పాల్గొన్నారు.

# అధికారుల పని తీరుపై మండిపడ్డ : మాజీ ఎంపిటిసి సుతారి.నర్సింలు



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : సర్పంచుల పదవీ కాలం ముగిసి ప్రత్యేకాదికారుల పాలన ప్రారంభమైనప్పటి నుంచి పారిశుధ్య పనులు సకాలంలో చేయకపోవడం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందనీ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి సుతారి నర్సింలు శనివారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అదికారులు బాధ్యతలు మరచి వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యాలయాలకు ఎప్పుడు వస్తున్నారో ఏం విధులు నిర్వహిస్తున్నారో తెలియని పరిస్థితి ఏర్పడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేకాదికారుల పాలనలో పారిశుధ్యం అటకెక్కిందంటూ ఆరోపించారు.గ్రామాలలో చెత్త చెదారంతో మురికి కాలువల్లో పూడిక కూరుకుపోవడం తో దోమలు స్వైర విహారం చేస్తున్నాయంటూ తీవ్ర స్థాయిలో మండి పడ్డారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకే కేటీఆర్ డ్రామాలు

## పాదయాత్ర చేసే నైతిక హక్కు కేటీఆర్ కు లేదు : కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి

మేజర్ న్యూస్ గజ్వేల్ : ప్రజలను మరో మారు మోసం చేసేందుకు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మళ్ళీ డ్రామాలు మొదలు పెట్టారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊడేం సారిక శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రమంతా పాదయాత్ర చేస్తానని ఆయన చెబుతుంటే దేనికో అర్థం కావడం లేదన్నారు. ప్రజ్ఞాపూర్ లో విలేకరుల సమావేశంలో సారిక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హరీష్ రావును ప్రతిపక్ష నేతగా చేయాలనుకుంటున్నా కేసిఆర్ దగ్గర మార్కులు కొట్టేయడానికి పాదయాత్ర చేస్తారా? లేక సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిరుద్యోగులు, మహిళలకు పెద్దపీట వేస్తున్నారని చాటింపు వేయడానికి పాదయాత్ర చేస్తారా? కేటీఆర్ సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. పాదయాత్ర మాట అటు ఉంచి ముందు కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు రావాలని అన్నారు. కేటీఆర్ కు పాదయాత్ర చేసే నైతిక అర్హత లేదని స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని తెలిపారు. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చింది మీరు కాదా? గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను మెరుగు పరుస్తూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం రేవంత్ రెడ్డి పై అక్కసుతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉండి గజ్వేల్ నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోగా, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేశారా? అని వారు ప్రశ్నించారు. అభివృద్ధి పనులలో అవినీతికి పాల్పడితే జైలుకు పంపిస్తా అన్న కేసీఆర్ ఆయన హయాంలో గజ్వేల్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులలో జరిగిన అవినీతి లో ఎంతమందిని జైలుకు పంపించారో చెప్పాలని నిలదీశారు. కేవలం కాంట్రాక్టర్ల కమిషన్ లతో నాయకుల జేబులు నింపారు తప్ప ప్రజలకు ఆయన చేసింది ఏమీ లేదని, అధికారకం కోల్పోయాక అసహనంతో బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని వారు ఘాటుగా విమర్శించారు.



# బాధిత కుటుంబ సభ్యులను

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



మునిపల్లి : మండలంలోని ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు బేకరీ సంగమేశ్వర్ తల్లిదండ్రులు బేగరి రాములు, లలితమ్మ, మంగలి ఆనందం తల్లి ఇటీవల మృతి చెందారు. అయితే ఈ విషయాలను తెలుసుకున్న అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, పైతర సాయికుమార్, మండల ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్ తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలన్నారు. అనంతరం రైతుబంధు అధ్యక్షుడు కళాలి యాదయ్య గౌడ్ కుమారుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు మాణయ్య, యాదయ్య గౌడ్, ఫారుక్ పటేల్, తుడం దుర్గయ్య, గాండ్ల నరేష్, జగదీశ్వర్, చీలపల్లి ఎక్బాల్, మౌలానా, నర్సింలు, రాజు సంపత్ తదితరులు ఉన్నారు.

# సదాశివపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## పాల్గొన్న ఎమ్మార్వో సరస్వతి, పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఎమ్మార్వో సరస్వతి, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు నాయక్, ఏవో రమేష్ , ఏఈఓ శ్రీదేవి, ఎం. విజయ్ కుమార్ ఎక్స్ సీఈఓ, పిఎసిఎస్ డైరెక్టర్లు, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# వీరశైవ సాహిత్య సదస్సుకు తరలిరండి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : శ్రీశైల సూర్య సింహాసనాదీశ్వర శ్రీ శ్రీ శ్రీ 1008 జగద్గురువులు డాక్టర్ చెన్నా సిద్ధపండితరాధ్య శివాచార్య వాహ స్వామి వారి ఆశీస్సులతో, మరియు షటస్థల బ్రహ్మ శివాచార్య మహాస్వాముల, పూజ్య శ్రీ స్వాముల నేతృత్వంలో వీరశైవ సమాజం, ఎడ్ల బజార్ వారు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించబడుతున్న వీరశైవ సాహిత్య సదస్సుకు అందరూ కూడా తరలి రావాలని వీరశైవ సమాజం, ఎడ్ల బజార్ అధ్యక్షులు గందిగే రాజు అన్నారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో శ్రీశైల జగద్గురువు వారి సాన్నిధ్యంలో నిర్వహించబడే సాహిత్య సదస్సు సదాశివపేట పట్టణం వీరశైవ సమాజం ఎడ్ల బజారు వారి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నిర్వహించడం జరుగుతుందని వర్కింగ్ ప్రెసిడెంట్ అన్మిశెట్టి జయప్రకాష్ అన్నారు. ఈ సదస్సు లో ప్రముఖ వక్తలు, ప్రవచన కర్తలచే ప్రవచనం, మరియు పత్ర సమర్పణాది కార్యక్రమాలు ఉంటాయని ఈ కార్యక్రమంలో పూజ్య గురువులు స్వాములు పాల్గోనున్నారని సమాజం నిర్వాహకులు తెలియజేశారు.


# అసైన్డ్ భూములకు రక్షణ లేదా..?

**- మూడు పువ్వులు... ఆరు కాయలు ప్రభుత్వ భూములు కాపాడు తారా.? అక్రమనకు గురి చేస్తారా..? - రైతుల పేర్లు మాయం.. రియార్టర్ పేర్లు మార్పు..?**

**- ఏవరు చేశారు.. ఎందుకు చేశారు..! అందరు శాఖహారులే... రొయ్యల ముల్లు ఏడా పాయే..!**



కొండాపూర్ మేజర్ న్యూస్ ప్రభుత్వ భూములను ప్రభుత్వాధికారులు కాపాడుతారా..? రియార్టర్లకు తొత్తులుగా మారి రైతులకు అన్యాయం చేస్తూ, రైతుల పేర్ల మీద ఉన్న భూములను బడ నేతలకు అప్పగిస్తున్నారు. తమ భూములను తమకు ఇవ్వాలని రైతులు అధికారుల చూట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. రైతులు ఎవరికి అడిన మాకు తేలియదు.. మాకు తెలియదని మాట దాటవేస్తున్నారు. అందరు శాఖహారులే రొయ్యల ముల్లు ఏడా పాయే అన్నట్లు ఉంది. ఓ వైపు జిల్లా కలెక్టర్ ప్రభుత్వ భూమి కబ్జాలకు పాల్పడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అందరికీ తెలిసిన విషయమే. కాగా కొండాపూర్ మండల పరిధిలోని మన్సానపల్లి గ్రామ ప్రభుత్వ భూమి




రెండు ఎకరాలు శంకర్పల్లి నుండి వికారాబాద్ వెళ్లే ప్రధాన రహదారి పక్కనే వున్నా దాదాపు సుమారు 7 కోట్లకు ఎకరం పలుకుతున్న భూమిని కబ్జా చేశారు. వివరాల్లోకెళ్తే మన్సానపల్లి గ్రామ రైతు మందుల పరమయ్య, ఆంజనేయులు పేర్ల పై నుండి హైదరాబాద్ కు చెందిన బడా రియాటర్లు విద్యాసాగర్, వరప్రసాద్ పేర్లపైకి సర్వే నెంబర్ 190/ఆ1,190/ఆ లో పూర్తి విస్తీర్ణం 2ఎకరాలు 2003-2004లో తారుమారు కావడం జరిగింది. అప్పటి నుండి నేటి వరకు మామిడి తోట సాగు చేస్తూ సంవత్సరానికి మూడు నుంచి నాలుగు లక్షల వ్యాపారం చేస్తున్నారు. ఈ సంఘటన పలుమార్లు వార్తాపత్రికల్లో ప్రచురించినా ఇంతకు ముందున్న రెవెన్యూ అధికారులు కేసు కోర్టులో ఉందని ఏదో ఒక మాట చెప్పి ఊరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ భూమి (అసైన్మెంట్) భూమి అమ్మడం గాని కొనడం గాని జరిగినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. గ్రామపంచాయతీ పరిధిలో ఏదైనా నిర్మించాలంటే గ్రామపంచాయతీ అనుమతులు తప్పకుండా కావలసి ఉంటుంది. కాని దాదాపు20 సంవత్సరాల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమి లో అద్భుతమైన భవనం ఏర్పాటు చేసి అందులో కూలీలు ఉండడానికి



ఏర్పాటు చేశామని మాయమాటలు చెపుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలను చేశారు. ఈ విషయం మండల స్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.ప్రభుత్వ భూమి ఇతరుల పేర్లకు మార్చాలంటే (ఎన్ ఓ సి) నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కావలసి ఉంటుంది. సంబంధిత మండల రెవెన్యూ అధికారులను ఆర్టిఐ ప్రకారం ఏరకంగా రైతుల పేర్లు నుండి ఇతరుల పేర్లకు మార్చారు. అనే విషయంపై అడిగిన ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సైలెంట్ గా ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పంచాయతీ సెక్రెటరీ వివరణ

ప్రభుత్వ భూమి 190 సర్వే నెంబర్లో గల రెండు ఎకరాల పొలంలో ఉన్న భవనానికి మేము ఎటువంటి అనుమతులు ఇవ్వలేము.మాకు దరఖాస్తు చేసుకోలేరు. వారి దగ్గర నుంచి ఎలాంటి టాక్స్ వసూలు చేయడం లేదన్నారు.

## అధికారులు బదిలీ అయితే నెలలు గడవాల్సిందేనా...?



మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండలంలో విద్యుత్ ఏఈ,లైన్మెన్, లు బదిలీ అయి సుమారు నెల రోజులు గడుస్తున్నప్పటికీ ఏఈ లైన్మెన్ లను నియమించకపోవడంతో ప్రజలు రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మండలంలోని వివిధ శాఖల అధికారులు బదిలీపై వెళ్తే నూతన అధికారిని నియమించాలంటే నెలలు గడవాల్సిందేనా నని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాల్సిన అధికారులు లేకపోవడంతో గ్రామాల్లో విద్యుత్ అంతరాయం సమస్యలు తీవ్రంగా ఏర్పడుతున్నాయి. గ్రామాల్లో లైన్మెన్ లేకపోవడంతో విద్యుత్ అంతరాయం కలిగితే ఎల్ సి తీసుకోవాలంటే రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో ఏదైనా సమస్య ఏర్పడితే కింది స్థాయి సిబ్బంది ఇంచార్జ్ అధికారిని సంప్రదించి పనులు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీ అయిన విద్యుత్ అధికారుల పోస్టులను భర్తీ చేయాలని మండల ప్రజలు రైతులు కోరుతున్నారు.

## సిఎస్సి ఫర్టిలైజర్ షాప్స్ రికార్డులు తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి ఏడి శ్రీనివాస్



కోహెడ మేజర్ న్యూస్: మండలలోని సిఎస్సి ఫెర్టిలైజర్ షాపుని వ్యవసాయ అధికారి ఏడి శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సక్రమంగా ఉన్నట్టు గుర్తియించారు .ఈ సందర్భంగా ఏడి శ్రీనివాస్ మాట్లాడుతూ..యాసంగి సాగు కి నకిలీ విత్తనాలు అమ్మినట్లైతే ఫెర్టిలైజర్ షాపులను సీజ్ చేయడం జరుగుతుదన్నారు.రైతులు లూజ్ గా ఉన్న సంచులలోని విత్తనాలు కొనుగోలు చేయవద్దన్నారు.విత్తన ప్యాకెట్,బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు రైతులు భద్రపరుచుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపబడిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తన డీలర్లు విత్తన చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఆయన వెంట విస్తరణ అధికారులు మహిపాల్,తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఫాన్సీ స్టోర్, రెండు పండ్ల దుకాణాలు దగ్ధం

## బాధిత కుటుంబానికి కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి 20వేలు తక్షణ సాయం



జిన్నారం మేజర్ న్యూస్:ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ తో ఫ్యాన్సీ స్టోర్ తో పాటు రెండు పండ్ల దుకాణాలు కాలి బూడిదైన సంఘటన బొల్లారం మున్సిపాలిటీ లో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇతర రాష్ట్రానికి చెందిన జితేందర్ భార్యతో కలిసి మార్కెట్లో ఫ్యాన్సీ స్టోర్ నిర్వహిస్తున్నాడు.గురువారం అర్ధరాత్రి షాపులో షార్ట్ సర్క్యూట్ కారణంగా బీకాలిపోయాయి.మంటలు పెద్ద ఎత్తున చెలరేగి పక్కనే ఉన్న పండ్ల దుకాణాల కు అంటుకొని దగ్ధమయ్యాయి. కాగా సుమారు 4 లక్షల రూపాయల సామాగ్రిని కోల్పోయినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై పోలీసులు సమాచారం అందుకొని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మానవత్వంతో ఆర్థిక సాయం :

కాగా బతుకుతెరువు నిమిత్తం బొల్లారానికి వచ్చి కుటుంబ పోషణ కోసం ఏర్పాటు చేసుకున్న ఫ్యాన్సీ స్టోర్ కాలి బూడిదవడంతో స్థానిక సంఘ సేవకుడు, బొల్లారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి విషయం తెలుసుకొని బాధిత కుటుంబానికి పెద్ద మనసుతో అండగా నిలిచారు.మానవత్వాన్ని చాటుతూ ధైర్యం కల్పించి 20,000వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సమయపాలన పాటించని వైన్స్ యజమానులు

**- నిర్లక్ష్యం నీడలో ఎక్సైజ్ అధికారులు**

**- 9 గంటలకే వైన్స్ మూసివేత**




మద్దూర్/మేజర్ న్యూస్: మండలంలోని కూటిగల్ గ్రామంలో ఏర్పాటుచేసిన సత్య వైన్స్ యజమానులు సమయపాలన పాటించకుండా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. ప్రతిరోజు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాత్రి 10 గంటల వరకు ఉండాల్సిన వైన్స్ 9 గంటల వరకే మూసివేసి వెళ్తున్నారు. దీంతో గ్రామాల్లో వైన్స్ యజమానులు విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు పర్మిషన్ ఇస్తూ బెల్ షాప్ యజమానులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. 9 గంటల వరకే వైన్స్ మూసి వేయడంతో కష్టమర్లు అధిక ధరలకు విక్రయించే బెల్ట్ షాపులను ఆశ్రయించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. గత కొంతకాలంగా ఇదే తరహాలో కొనసాగిస్తూ వైన్స్ యజమానులు మూడు పువ్వులు ఆరుకాయలుగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. వైన్స్ యజమానులు ఈ తీరును కొనసాగిస్తున్న ఎక్సైజ్ అధికారులు పర్యవేక్షణ చేయకుండా తమకేం పట్టింపు లేనట్టుగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. 9 గంటలకే వైన్స్ మూసి వేయడంతో వివిధ గ్రామాల మద్యం ప్రియులు బెల్ట్ షాపులను ఆశ్రయించి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సమయపాలన పాటించే విధంగా చర్యలు చేపట్టాలి.

# విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

కొండపాక మెజర్ న్యూస్: మండల పరిధిలోని సిరిసినగండ్ల ఉన్నత పాఠశాల ఆరో తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థులకు ప్లేట్లు పంపించేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ది విట్టల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు చదువుకుంటారని వారికి క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ సిద్దిపేట ఎస్ టి యు కొండపాక మండల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్లేట్లు పంపిణీ చేశామని ఇందుకు సహకరించిన తాళ్లపల్లి లక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీనివాస్ ప్లేట్లు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు వారికి పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులు సూచించారు చదువుకు ఎప్పుడు పేదరికం అడ్డు కావద్దని వారు అనుకున్న స్థాయికి ఎదగాలంటే ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండే



ఇష్టంతో చదువుకోవాలని అప్పుడే వారు ఉన్నత స్థాయికి ఎదుగ గలుగుతారని అన్నారు ఈ కార్యక్రమంలో సమస్త సభ్యులు దయానంద్ సరస్వతి పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**- ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి - రైస్ మిల్లుల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు**

**- ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని



సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ వీసీ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ ఎం నాగేష్,, సివిల్ సప్లై, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

# హోంగార్డు ఆఫీసర్లతో ఆత్మీయ సమావేశం

***పోలీస్ శాఖలో క్రమశిక్షణ, సమయపాలన చాల ముఖ్యం - జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.***

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్. పోలీసు శాఖలో విధులు నిర్వహించే హోంగార్డు ఆఫీసర్ల సమస్యలు పరిష్కారించేందుకు కృషి చేస్తామని జిల్లా ఎస్.పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. అన్నారు. శనివారం రోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. హోంగార్డు ఆఫీసర్ల శాఖపరమైన సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హోంగార్డు ఆఫీసర్లను ఉద్దేశించి జిల్లా ఎస్.పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ... హోంగార్డ్ సిబ్బందికి యూనిఫామ్ అలవెన్స్ త్వరలో అందజేశాల చూస్తమని తెలిపారు. రేన్ కోట్స్ హెల్త్ కార్డు, గురించి పై అధికారులకు ప్రపోజల్స్ పంపించడం జరిగింది త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందన్నారు.

వాోంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు, క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ప్రతి శనివారం పెరేడ్ నిర్వహించినప్పుడు మీ సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలపాలని సూచించారు. హోంగార్డ్స్ ఆఫీసర్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహించారని, ఇక ముందు కూడా ఇదే అదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారిని గుర్తించి రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖలో కీలకమైన భాధ్యతలు నిర్వహిస్తున్న హోంగార్డు ఆఫీసర్ల సమస్యలను తన పరిధిలో చేయగల సమస్యలను వెంటనే పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా రావలసిన ఇతర సమస్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారిస్తామన్నారు. శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు, విధినిర్వహణలో పోలీసులకు సహాయకారిగా ఉండే హోంగార్డు ఆఫీసర్లకు వ్యక్తిగత క్రమశిక్షణ, సమయపాలన చాల ముఖ్యమని అన్నారు. హోంగార్డులు తన దృష్టికి తీసుకొచ్చిన హాస్పిటల్ ట్రిట్మెంట్ లో రాయితీ, కాలేజ్ ఫీజులలో రాయితీ అలాగే ఇంకా కొన్ని విషయాలలో రాయితీల కోసం సంబంధిత యాజమాన్యంతో మాట్లాడి

పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. పోలీస్ శాఖలోభాధ్యతయుతమైన విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఆఫీసర్లు తమ సమస్యల పరిష్కారానికి సరైన మార్గంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో నిబంధనలు అతిక్రమించి క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడవద్దని సూచించారు. హోంగార్డు విభాగం నియమ, నిబంధనలు ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా హోంగార్డు ఆఫీసర్లు జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.కు వినతుల పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన పోలీస్ కమిషనర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తమని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్. మహేందర్ సాయుధ ధల డిఎస్పీ. రంగ నాయక్ , ఆర్.ఐ .శైలేందర్ ఆర్ ఎస్.ఐ నరేష్ హోం గార్డ్ ఇంచార్జ్ శ్రావణ్ మెదక్ జిల్లా హోంగార్డు సంస్థ అధ్యక్షుడు కలకుంట్ల.శ్రీనివాస్ హోంగార్డులు బి.సత్యనారాయణ, లక్ష్మణ్, అర్షత్, దశరథ తదితరులు పాల్గొన్నారు..

## మెదక్ ఎమ్మెల్యేను కలిసిన కమిషనర్

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ మెదక్ మున్సిపల్ కమిషనర్గా ఇటీవల విధుల్లో చేరిన కమిషనర్ జి. శ్రీనివాస్ రెడ్డి శనివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ను శనివారం కలిసి పుష్పగుచ్చం అందజేశారు పట్టణంలోని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కమీషనర్ కు ఎమ్మెల్యే సూచించారు.



## ఘన వ్యర్థాల కాల్చివేత ప్రాంతం పరిశీలించిన పిసిబి టీం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం ఎన్రిచ్ ఏరియాలో గత మూడు రోజుల క్రితం రసాయన ఘన వ్యర్థాలకు కాల్చివేత ఘటనకు సంబంధించి సూర్య నేటి దినపత్రికలో ప్రచురించిన కథనానికి పిసిబి యంత్రాంగం స్పందించింది.శనివారం పిసిబి ఏఈ కుమార్ పాఠక్ ఆదేశాల మేరకు పిసిబి సిబ్బంది ఆసియా, నర్సింలు ఘన వ్యర్థాలు కాల్చివేసిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ... ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించే విధంగా ఇలాంటి చర్యలకు పాల్పడితే సదరు పరిశ్రమలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్మానుష్య, బహిరంగ ప్రదేశాల్లో పరిశ్రమల ఘన వ్యర్థాలు కాల్చివేయడం సరైంది కాదని హెచ్చరించారు.ఘటనపై ఉన్నతాధికారులకు నివేదించి తగువిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన బొల్లారం విద్యార్థిని



జిన్నారం మేజర్ న్యూస్:68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రీడల్లో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతికి చెందిన నిషా కుమారి రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ మంగీలాల్ ఒక ప్రకటనలో తెలిపారు.అండర్ 17 బాలికల విభాగంలో జరిగిన కబడ్డీ క్రీడాంశంలో పాఠశాల విద్యార్థిని నిషా కుమారి ఒకటవ తేదీ సిద్దిపేటలో జరిగిన ఎస్ జి ఎఫ్ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైందన్నారు. మూడవ తేదీన మహబూబ్నగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్న నున్నట్లు తెలిపారు.రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థిని నిషా కుమారి, పిడి రమేష్ గౌడ్ లను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

## పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా కాంగ్రెస్ సర్కార్


### పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కాంగ్రెస్ సర్కార్ అండగా నిలుస్తోందని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.శనివారం జిన్నారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 21 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇరవై ఒక్క లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం పెద్ద దిక్కు గా మారి అండగా నిలుస్తుంది అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, తాసిల్దార్ బిక్షపతి, నాయకులు కృష్ణ శ్రీకాంత్ రెడ్డి, ఆయా గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి - ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్లను గుర్తించాలి**
**- తాలు పేరుతో కోతలు విధించడానికి వీలు లేదని స్పష్టీకరణ - వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం సేకరణపై కలెక్టర్లతో సమీక్ష**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో తక్షణమే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం సేకరణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం సేకరణ జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని గుర్తు చేశారు. సన్నరకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ధాన్యం శుభ్రపరిచే ప్యాడీ క్లీనర్లు, క్యాలిపర్స్ ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన సమకూర్చాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం ధాన్యంతో కలువకుండా చూడాలని, సన్న రకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డు రకం ధాన్యం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కాగా, తాలు, తప్ప పేరుతొ రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలలో కోతలు అమలు చేయకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాతే కాంటా చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం కలుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చేలా వారికి అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి



ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లను ముందస్తుగానే గుర్తించాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు వీలుగా ప్రత్యేక ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లోపు చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ,అదనపుకలెక్టర్ మాధురి,జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివ కుమార్ , జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కొండలరావు, జిల్లా సహకారశాఖ అధికారి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రమైన కులగణన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ - స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేయనుంది**
**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు**



మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్.. బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్దపీట వేయనుందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్ లో నిర్వహించిన సమగ్ర కులగణన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు, మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల రాజేశ్, బొజ్జ పవన్, సుప్రభాత్, గంగా నరేందర్, రాజిరెడ్డి, పేరూర్ శంకర్, శ్రీనివాస్ చౌదరి, పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర లింగం, ఆవారి శేఖర్, శమీ, బొద్దుల రుక్మిణి క్రిష్ణ, విజయలక్ష్మి, మందుగుల గంగాధర్, బోయని అరుణ, పరుశురాం గౌడ్, తాహేర్, ఉమర్, మహేశ్ గౌడ్, వెంకట్ గౌడ్, రాంచందర్ గౌడ్, అశోక్, లక్కరు శ్రీనివాస్, శ్రీకాంత్, హపీజ్ మోల్సాబ్, దాయర రవి, గూడూరి అరవింద్ లతో పాటు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సమగ్ర కులగణనతో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతందని ఆయన అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట

# మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ ఆకస్మిక తనిఖీ

**- ప్రజలకు అన్ని విధాల రక్షణ, భద్రత కల్పించాలి : జిల్లా ఎస్.పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్**

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్.. జిల్లాలోని మెదక్ రూరల్ సర్కిల్ పరిదిలోని మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ మరియు సర్కిల్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్.పి .ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ అధికారులకు పలు సూచనలు చేస్తూ.. నేరాలను నియంత్రించడంతో పాటు, శాంతి భద్రతలపై ప్రజలకు నమ్మకం కలగాలంటే విజుబుల్ పోలీసింగ్ తోనే సాధ్యపడుతుందని శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విజుబుల్ పోలిసింగ్ కీలకం అని, విజుబుల్ పోలీసింగ్ లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారులు, పెట్రో కార్, బ్లూ కోల్ట్ సిబ్బంది తరచు గ్రామాలను పర్యటిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాలు, సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు పెండింగ్లో తీవ్రమైన నేరాల సి.డి ఫైల్స్, స్థిరాస్థి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు.

పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదపుర్యకంగా వుంటూ వారి యొక్క సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల మద్యే ఉంటూ పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న పోలీసుల పాత్రే కీలకంగా ఉంటుందని తెలిపారు.




# అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**విజిలెన్స్ అవగాహణ వారోత్సవలలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ గణపతి రావు**



నెహ్రూ యువకేంద్ర,సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహణ వారోత్సవలలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ గణపతి రావు సేవా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు దేశబోయిని నర్సింహులుతో కలిసి ప్రతిజ్ఞ చేసి మాట్లాడుతూ అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని అవినీతి మన దేశ ఆర్థిక, రాజకీయ మరియు సామాజిక ప్రగతికి ప్రధాన అడ్డంకిగా మారిందని అందరు తెలుసుకోవాలని ప్రభుత్వం, పౌరులు మరియు ప్రైవేటు రంగం వంటి అన్ని భాగస్వాములు కలిసి అవినీతిని నిర్మూలించేందుకు పని చేయాల్సిన అవసరం ఉందని ప్రతి పౌరుడు జాగ్రత్తగా ఉండి ఎల్లప్పుడూ అత్యున్నత స్థాయి నిజాయితీ మరియు సమగ్రతకు కట్టుబడి ఉండి, అవినీతి వ్యతిరేక పోరాటానికి మద్దతు ఇవ్వాలి అని తెలుకోవాలి. ఈవిధంగా ప్రతీ ఒక్కరూ తమకు తాము ప్రతిజ్ఞ చేసుకోవాలి ప్రతి ఒక్కరూ నిజాయితీ, నిబద్ధతతో పనిచేసి అవినీతిని పారద్రోలాలని పిలుపునిచ్చారు తీవ్రవాదం కన్న అవినీతి ప్రమాదంగా మారిందని నిస్వార్థసేవకు ప్రాధాన్యతనిచ్చి ముందుకు సాగి దేశాన్ని ప్రగతి పథంలో నిలుపుదాం అందరూ కలిసి ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్వీఫ్ పై అవగాహన సదస్సు




గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగం మరియు స్థానిక రెవెన్యూ శాఖ సంయుక్తంగా కళాశాలలో విద్యార్థులకు స్వీఫ్ పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నూతన ఓటర్లకు ఓటు నమోదు కార్యక్రమం మరియు ఓటు యొక్క ప్రాధాన్యతపై సదస్సును నిర్వహించడం జరిగింది. ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు వజ్రాయుధం అని, ఓటు హక్కును వినియోగించుకోవడమే నిజమైన ప్రజాస్వామ్యమని పలువురు వక్తలు ప్రసంగించారు. విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ శ్రీమతి కమల క్రిస్టియాన విద్యార్థులకు సూచించారు. నిజమైన ప్రజాస్వామ్య సాధనకు 100% ఓటింగ్ టర్న్ అవుట్ జరగాలని కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ బి మురళీధర్ విద్యార్థులను కోరారు. ఓటు హక్కు చరిత్ర మరియు దాని ప్రాధాన్యతపై మండల ఉప తాహసిల్దార్ భాస్కర్ ప్రసంగించారు. ఓటు హక్కు సద్వినియోగం ప్రజల భవిష్యత్తు, సంక్షేమం ఆధారపడి ఉంటుందని, దానికి 18 సంవత్సరాల వయ–సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని పలువురు వక్తలు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ జయరాజు, డాక్టర్ వేణు మరియు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వనస్థలిపురం నారాయణ సిబిఎస్ఇ స్కూల్‌లో ఘనంగా క్రీడోత్సవాలు







వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః హయత్‌నగర్ మండలం వనస్థలిపురం రంగారెడ్డి కాలనీ లోని నారాయణ కాన్సెప్ట్ సి.బి.ఎస్.ఇ స్కూల్‌లో క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి.యం గోపాల్‌రెడ్డి హాజరై క్రీడలతో మానసిక, శారీరక శక్తి పెంపొందుతుందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమన్నారు. ఎ.జి.యం రవీంద్రబాబు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యతను, సృజనాత్మకతను వెలిక తీస్థాయని తెలిపారు. ఈ క్రీడా పో టీలలో గెలుపొందిన వారికి నవంబర్ 14 బాలల దినోత్సవం రోజున బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనూ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్ర మాలకు కూడా తమ యాజమాన్యం సమ ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో జి.యం గోపాల్‌రెడ్డి, ఎ.జి.యం రవీంద్రబాబు, ప్రిన్సిపాల్ అనూసింగ్, అకాడమిక్ డీన్ స్వప్న, వైస్ ప్రిన్సిపాల్స్ స్వర్ణవల్లి, పద్మజ, ఎం.ఓలు రఘునాద్‌రెడ్డి, శ్రీనివాస్ లతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 10న శ్రీ రేణుక రాజేశ్వరి శక్తి పీఠం వారిచే కార్తీక కోటి దీపోత్సవం

- భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి
- బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ లోని శ్రీ రేణుక రాజేశ్వరి శక్తి పీఠం జగన్మాత సేవలో మెల్లూరి నవీన్ శర్మ నేతృత్వంలో ఈనెల 10 వ తేదీ సాయంత్రం అల్మాస్‌గూడలోని ఆర్కా ఇంటర్నేషనల్ స్కూల్ గ్రౌండ్‌లో కార్తీక కోటి దీపోత్సవం కార్యక్రమం జరుగుతుందని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని కరపత్రాన్ని నిర్వాహకులతో కలిసి కార్పోరేటర్ శనివారం ఆవిష్కరించారు. శాంతి సమాజ నిర్మాణం కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, ఇలాంటి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాల్గొని శాంతి సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ కోరారు. కార్యక్రమంలో ఆర్క ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ఏనుగు సింధు తిరుమల్‌రెడ్డి, శక్తి పీఠం సభ్యులు నరసింహారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మల్లేష్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# రెట్టింపు లాభాలను ఆర్జించిన మోటిసన్స్ జ్యువెలర్స్ లిమిటెడ్ స్టెల్లార్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఆభరణాల పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న మోటిసన్స్ జ్యువెలర్స్ లిమిటెడ్, సెప్టెంబర్ 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ-సంవత్సరానికి, అక్టోబర్ 28, 2024న జరిగిన బోర్డు సమావేశంలో అద్భుతమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఆదాయాలు మరియు లాభాలలో, దాని ఆర్థిక కొలమానాలలో బలమైన వృద్ధిని సాధించింది. సెప్టెంబర్ 30, 2024తో ముగిసే స్వతంత్ర త్రైమాసికంలో, మోటిసన్స్ జ్యువెలర్స్ లిమిటెడ్ కార్యకలాపాల ద్వారా రూ. 10,934.44 లక్షలు, సంవత్సరానికి 21% వృద్ధిని సూచిస్తుంది. సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన స్వతంత్ర అర్ధ-సంవత్సరానికి, కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం మొత్తం రూ. 19,805.64 లక్షలు, 11.98% పెరుగుదలను ప్రతిబింబిస్తుంది. అదనపు అభివృద్ధిలో, 1:10 నిష్పత్తిలో ఈక్విటీ షేర్ల ఉపవిభాగాన్ని బోర్డు ఆమోదించింది, అంటే మెమోరాండం ఆఫ్ అసోసియేషన్లోని మూలధన నిబంధనను మార్చిన తర్వాత ఒక ఈక్విటీ షేర్ పది షేర్లుగా విభజించబడుతుంది. నవంబర్ 9, 2024, ఈ స్టాక్ స్ప్లిట్కు రికార్డ్ డేట్గా సెట్ చేయబడింది.

## సెల్లాకోర్ గాడ్జెట్స్ లిమిటెడ్. వాషింగ్ మెషీన్లను తయారు చేయడానికి డిక్సన్ టెక్నాలజీస్‌తో భాగస్వామ్యం

CELLECOR
EXPANDING POSSIBILITIES

సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతీయ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ మార్కెట్లో శరవేగంగా ఎదుగుతున్న సెల్లాకార్ గాడ్జెట్స్ లిమిటెడ్.. భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసెస్ (ఇఎంఎస్) కంపెనీ డిక్సన్ టెక్నాలజీస్ (ఇండియా) లిమిటెడ్తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ సహకారం అధిక-నాణ్యత వాషింగ్ మెషీన్లను చేర్చడానికి దాని ఉత్పత్తి శ్రేణిని విస్తరించడం ద్వారా గృహోపకరణాల విభాగంలో సెల్లాకార్ ఉనికిని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భాగస్వామ్యం కింద, డిక్సన్ టెక్నాలజీస్ సెల్లాకార్ కోసం వివిధ రకాల వాషింగ్ మెషీన్లను తయారు చేస్తుంది, దాని అధునాతన నైపుణ్యం మరియు అత్యాధునిక సౌకర్యాలను ఉపయోగించుకుంటుంది. డిక్సన్ తయారీ కర్మాగారాలు, ఐ.ఎస్.ఓ ప్రమాణాలతో ధృవీకరించబడ్డాయి, సెల్లాకార్ యొక్క వాషింగ్ మెషీన్లు నాణ్యత మరియు మన్నిక యొక్క అత్యున్నత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారిస్తుంది. వినూత్నమైన, అధిక-నాణ్యత గల ఉత్పత్తులను పోటీ ధరలకు అందించడం ద్వారా భారతదేశంలో ఇంటి పేరుగా మారాలనే సెల్లాకోర్ దృష్టితో ఈ భాగస్వామ్యం జతకట్టింది. డిక్షన్ టెక్నాలజీస్ లిమిటెడ్ భారతదేశం అంతటా వినియోగదారు డ్యూరబుల్స్, లైటింగ్ మరియు మొబైల్ ఫోన్ల తయారీలో ప్రధాన డిజైన్-కేంద్రీకృత మరియు పరిష్కారాల సంస్థగా ప్రసిద్ధి చెందింది.

# కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయం కార్తీకమాస పూజా కార్యక్రమాలకు సర్వం సిద్ధం

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో 02 నవంబర్ 24 నుండి 01 డిసెంబర్ 24 వరకు కార్తీక మాసోత్సవ పూజా కార్యక్రమాలు వైభవోపేతంగా జరుగుతాయని ఆలయ కార్యనిర్వహణాధికారి లావణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీక మాస ఉత్సవంలో భాగంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు కమీషనరు ల ఆదేశముల మేరకు ఈ క్రింది కార్యక్రమములు నిర్వహించబడతాయని ఆమె పేర్కొన్నారు. సా. 6.00 గం.లకు ఆకాశ దీపారాధన) , ప్రతి రోజూ సా. 6.00 నుండి 8.00 గం.ల వరకు సామూహిక కార్తీక దీపోత్సవము ,సామూహిక సత్యనారాయణ వ్రతాలు, విష్ణు సహస్ర నామ పారాయణం, ప్రతి సోమవారము రోజున మహాన్యాస పూర్వక రుద్రభిషేకము, ప్రతి సోమవారము రోజున సామూహిక దీపోత్సవములో పాల్గొను మహిళా భక్తులకు తాంబూలములు, ప్రసాదము అందించబడును. ప్రవచనాలు, కార్తీక పురాణం, హరికథా కాలక్షేపం, యక్షగానం, కోలాటం, కూచిపూడి నృత్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు సమయానుకూలంగా నిర్వహించబడును. 03 నవంబర్24 రోజున సామూహిక సుందరాకాండ పారాయణము, 07 నవంబర్ 24 న చట్ పూజ, 15 నవంబర్ 24 కార్తీక పౌర్ణమి రోజున కోనేరు వద్ద దీపోత్సవము, హారతి పూజ కార్యక్రమాలు జరుగుతాయనీ పేర్కొన్నారు.



## నేడు రంగారెడ్డి జిల్లా నాటక సమాజాల సమాఖ్య ఎన్నికలు

### కళాకారులు సకాలంలో హాజరు కావాలన్న రాష్ట్ర కార్యవర్గం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రంగారెడ్డి జిల్లా నాటక సమాజాల సమాఖ్య ఎన్నికలు ఈనెల 3వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతాయని కళాకారులు సకాలంలో హాజరు కావాలని సమాఖ్య రాష్ట్ర కార్యవర్గం తెలిపింది. వనస్థలిపురం డి మార్ట్ వెనుకాల మధుర రెసిడెన్సీలో జరుగనున్న ఈ సమావేశానికి హాజరుకానున్న కళాకారులు తమ అంగీకారాన్ని వాట్సాప్ మెసేజ్ ద్వారా సోమ అంజిరెడ్డి ఉపాధ్యక్షుడు 9701552300, శ్రీ రామాచారి సిరిగిరి సహాయ కార్యదర్శి 9440388552, సూర్యవర్ధన్‌రెడ్డి నామా కోశాధికారి 9676937888, బాపనపల్లి పరమేశ్వర్ 9666339570 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని వారు సూచించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్రంలోని సాంఘిక, పౌరాణిక, పద్య నాటకాలు ప్రదర్శించే కళా సమాజాలు అన్నింటిని కలుపుకుంటూ రాష్ట్ర స్థాయిలో తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య ఏర్పాటయిందని, జిల్లా స్థాయిలో కూడా నాటక సమాజాల సమాఖ్యను ఏర్పాటు చేసి కార్యవర్గాన్ని ఎన్నుకొని జిల్లాలలో నాటక రంగ వికాసానికి, నాటక సమాజాల సంక్షేమానికి, కళాకారుల ప్రోత్సాహానికి తోడ్పడాలని రాష్ట్ర కార్యవర్గం భావించిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరు కావాలని వారు సూచించారు.

## టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడుని కలిసిన టీడీపీ నాయకులు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి ఆర్ నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ పిన్నమనేని సాయిబాబా, జూబ్లీహిల్స్ సీనియర్ నాయకులు ఏబీఆర్ మోహన్ రావు, బాలరాజ్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

## జింజర్-గార్లిక్-పొటాటో మర్చంట్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎం. నరేందర్ గుప్తా ఎన్నిక



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ది జింజర్-గార్లిక్-పొటాటో మర్చంట్స్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం ఏర్పడింది. అఫ్జల్‌గంజ్‌లోని సిద్ధిఅంబర్ బజార్‌లోగల తారక్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గంకు ఏన్నిక జరిగింది. ఈ ఏన్నికలో అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎం. నరేందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా సురేష్ జార్జ్,కోశాధికారిగా డి. శశికాంత్, ఉపాధ్యక్షులుగా డి. అనంతరం,కలీం,డి. శివకుమార్,జాయింట్ సెక్రెటరిగా డి.గోపాల్ యాదవ్, గౌరవ సలహాదారులుగా క్యాతమ్ రాధాకృష్ణ,ప్రవీణ్ ఓరా,సి. పరమేశ్వర్,కార్యవర్గ సభ్యులుగా సైదవలీ,బి.మల్లేష్, ఏ. శేషాద్రి గౌడ్,ఇర్షాద్ ,రితేష్ ఓఝా,సచినల్,జేమ్స్,మురళిలు ఏకగ్రీవంగా ఏన్నికయ్యారు. ఈ కమిటీ రెండు సంవత్సరాలపాటు కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ ,బి.జె.వై.ఎం. సెంట్రల్ జిల్లా కార్యదర్శి దేవర వంశీలు పాల్గొని నూతన కార్యవర్గంను ఉద్దేశించి ప్రసంగించి,వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో ఉస్మాన్‌గంజ్‌కు చెందిన వ్యాపారులు పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వేకు అన్ని విధాలుగా సన్నద్ధం

## కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై ఈ నెల 06 నుండి చేపట్టనున్న ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని అన్ని విధాలుగా సన్నద్ధం చేశామని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఇంటింటి సర్వే ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. నిర్ణీత కాల వ్యవధి లోపు ఇళ్ల జాబితా (హౌజ్ లిస్టింగ్) రూపకల్పన ప్రక్రియను పూర్తి చేసి ఎన్యుమరేషన్ బ్లాక్ లను పక్కాగా గుర్తించాలన్నారు. తదనుగుణంగా పూర్తిస్థాయిలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను సర్వేలో భాగస్వాములు చేయాలని, ఏకకాలంలో సర్వే, డేటా ఎంట్రీ సమాంతరంగా జరిగేలా చొరవ చూపాలన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ,



ఏ ఒక్క నివాస గృహం సైతం తప్పిపోకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని అన్నారు. సర్వే సందర్భంగా సేకరించిన ఆయా కుటుంబాల స్థితిగతులకు సంబంధించిన వివరాలను వెంటనే ఆన్లైన్ లో నిక్షిప్తం చేసేలా సరిపడా సంఖ్యలో డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించడం జరిగిందన్నారు. ఎన్యుమరేటర్లు, పర్యవేక్షకులు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించామని, జిల్లాలోని అన్ని నివాస ప్రాంతాల్లో పక్కాగా సర్వే నిర్వహించేలా సన్నద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. వీ.సీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారుల తో మాట్లాడారు. ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై కీలక సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావులేకుండా ఎన్యూమరేటర్లు పక్కాగా సర్వే నిర్వహిస్తూ, ఆయా కుటుంబాలకు సంబంధించిన సమగ్ర వివరాలు సేకరించేలా చూడాలన్నారు. సూపర్వైజర్లు సర్వే తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను నిశితంగా పరిశీలించాలని, తప్పులు లేకుండా ఆన్లైన్లో వాటిని నమోదు చేయించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ భవన్ లో శనివారం తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సామాజిక ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) సంగారెడ్డిలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తదనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కులగణన వలన అనగారిన వర్గల పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది దీనికోసం తెలంగాణ ప్రభుత్వం కూడా కొద్ది రోజుల






క్రితం సమగ్ర కుటుంబ సర్వే ఫామ్ ని కూడా రిలీజ్ చేయడం జరిగింది, దీనివలన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ లాంటివి చేయడానికి ఈ కులగనన ఏంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు టీజీఐఐసి ఛైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి నిలం మదు ముదిరాజ్ మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి బూరగడ్డ పుష్ప నగేష్ కుర్మా రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ గాలి అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు చేయకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మ దేవేందర్ రెడ్డి



మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్.. కొబ్బరికాయలు కొడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం కాదు త్వరితగతిన అకాల వర్షాల నుంచి రైతులను ఆదుకుని ధాన్యాన్ని తూకం వేసి కర్షకులను ఆదుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు...సోమవారం నుండి కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తూకం చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల తరఫున అన్నదాతల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని చెప్పి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను నిండా ముంచిందన్నారు.రైతు భరోసా ఇవ్వకుండా రైతులను నట్టేట ముంచిందన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి రైతులు ఓట్లేస్తే ఆరు కాలం రైతులు కష్టపడి పండించిన పంటను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయకుండా రైతులకు చుక్కలు చూపిస్తున్నారని ఆరోపించారు. గత బి అర్ ఎస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెనువెంటనే కొనుగోలు కేంద్రాల ప్రారంభించి త్వరితగతిన ధాన్యం తూకం వేసి 72 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ చేశామని గుర్తు చేశారు. సన్న నరకానికి రూ. 500 బోనాస్ ఇవ్వడం దేవుడెరుగు, అసలు ధాన్యమే కొనడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టపారియన్ కవర్లు ఇవ్వకపోవడం ద్వారా ధాన్యం అకాల వర్షాలకు తడచి ముద్దయి మొలకలు వస్తున్నాయి. దీనివలన రైతులు క్వింటాళ్ల కొద్దీ ధాన్యం నష్టపోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అగ్ని ప్రమాదానికి ఇల్లు దగ్ధం

## బాధితుడిని పరామర్శించిన కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:దీపావళి పండుగ వేళ బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తీ'లో నివసించే మున్నా యాదవ్ ఇల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైంది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.జరిగిన నష్టానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఇల్లు కోల్పోయిన భాధిత కుటుంబానికి తన వంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వం మున్నా యాదవ్ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజు, స్థానికులు శేఖర్, వర్మ, పద్మ, ధనుంజయ్, మెట్టు యాదవ్, బీనయి, కమలేష్, అజయ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన

## ఏవో రామకృష్ణ



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూర్ మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏవో రామకృష్ణ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాన కాలంలో పండించిన వరి ధాన్యాన్ని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.


# ఆర్థిక సహాయం అందజేసిన

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట.కమలాకర్ రెడ్డి



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన ఎర్రోళ్ల ముత్తయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రోజున మ-రణించడం జరిగింది.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి మృతుని కుటుంబసభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయనతో ధర్మారం మల్లయ్య,దార స్వామి,దార మల్లయ్య,నక్క సాయి,ఎల్లయ్య,బాల్ రాజు తో పాటు తదితరులు అన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



బెజ్జంకి,నవార్యన్యూస్: ఇటీవల మృతి చెందిన మండల పరిధిలోని పోతారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పుట్ట సంపత్ తండ్రి పుట్ట నర్సయ్య అలాగే చీలాపూర్ గ్రామానికి చెందిన పరకాల పోచయ్య కుటుంబ సభ్యులను శనివారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. పార్టీ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి నాయకులు లింగాల లక్ష్మణ్, రాజమహేందర్ రెడ్డి,రాగుల మొండయ్య,ఎర్రవెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

- బస్తాకు 40 కిలోల కంటే ఎక్కువ తక్కువ వెయ్యొద్దు. - ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ. - సీరియల్ ప్రకారం రైతుల ధాన్యం కొనుగోలు చేయాలి.
- రైతులు ధాన్యం తూర్పార పట్టేలా చర్యలు చేపట్టాలి. - రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న కలెక్టర్.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ..ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. పటాన్ చెరు మండలం ,బిచ్చు గూడ గ్రామంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శనివారం రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురితో కలిసి పరిశీలించారు. కొనుకోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతులకు క్రమసంఖ్య ప్రకారం నమోదుచేసుకుని ద్వారాగా తూకం వేయాలని కొనుకోలు కేంద్రాల ఇన్ ఛార్జ్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్ లను ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు , ధాన్యం నాణ్యత ప్రమాణాలను పాటించేలా రైతులకు అవగాహన చేయాలన్నారు . ధాన్యం విక్రయించిన రైతులకు వివరాలు ట్యాబ్ లో వెంటనే నమోదు చేయాలని సూచించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా' అని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రానికి ఎంతమంది రైతులు ధాన్యం తీసుకువచ్చారని వివరాలు కేంద్రం ఇన్చార్జిలను అడిగి తెలుసుకున్నారు . రైతుల సౌకర్యార్థం కేంద్రాలలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా లోటు పాట్లు ఉంటే సరిచేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఒక బస్తాకి 40 కేజీలకన్నా ఎక్కువ తూకం వేయవద్దని ఆదేశించారు .ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. మాయిశ్చర్ 17 లోపు వుండేలా చర్యలు తీసుకోవాలని , తాలు తప్ప, రాళ్ళు,రప్పలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరి కోత హార్వెస్టర్ ల వేగం (ఆర్పీఎం) 18 కన్నా ఎక్కువ వేగంతో వరి కోత పనులు నిర్వహించాలని రైతులకు సూచించారు అంతకు ముందు కలెక్టరేట్ సమావేశమందిరంలో వ్యవసాయశాఖ , పౌరసరఫరాలశాఖ, సహకార శాఖ ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.జిల్లా లో కొనుకోలుకేంద్రాలు వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు . కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ వెంటనే జరిగేలా పర్యవేక్షణ



జరపాలన్నారు.అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, అన్ని కేంద్రాలకు సరిపడా గన్నీ బ్యాగులు సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివ కుమార్ , జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కొండలరావు, జిల్లా సహకారశాఖ అధికారి కిరణ్ కుమార్ , పి డి. డి ఆర్ డి ఏ జ్యోతి, కేంద్రం నిర్వాహకులు ఉన్నారు.

# మనోహరాబాద్ లో ఘోర రోడ్డు ప్రమాదం



తూప్రాన్: మేజర్ న్యూస్ : – మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పోతారం లో ఘోర రోడ్డు ప్రమాదం, నలుగురు మృతి వాటర్ ట్యాంకర్–బైక్ ఢీకొని నలుగురు మహతి– మృతుల్లో ఇద్దరు పెద్దలు, ఇద్దరు చిన్నారులు.– మనోహరాబాద్ మండలం పోతారం దగ్గర ఘటన.– పోతారం దగ్గర రోడ్డుపై ధాన్యం ఆరబోసిన రైతులు.– ధాన్యం కుప్పలు ఉండటంతో ఒక వైపు నుంచే రాకపోకలు.ఎదురుగా వచ్చి బైక్ను ఢీన్న ట్యాంకర్, నలుగురు మృతి.మృతదేహాలు తూప్రాన్ మార్చురీకి తరలింపు.– మృతులు మన్నే లావణ్య, ఆమె బావ ఆంజనేయులు, లావణ్య కూతుళ్ళు సాన్విక (6), సహస్ర (7), గా గుర్తింపు.– పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి... ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకం కింద వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.శనివారం రాష్ట్ర పాఠశాల విద్య సంచాలకులు నరసింహారెడ్డి, రాష్ట్ర వయోజన విద్య సంచాలకులు ఉషారాణి తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉల్లాస్ పథకం కింద అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమ పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి హాజరై మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ సిస్టం కింద మెదక్ జిల్లాలో వయోజనులను అక్షరాసులుగా చేసే లక్ష్యం కాగా, ప్రతి ఐదుగురి వయోజనులకు ఒక వాలంటరీ చొప్పున వాలంటీర్ల ద్వారా వయోజనులను అక్షరాస్యులుగా చేయనున్నట్లు తెలిపారు. దీనికిగాను సంబంధిత శాఖల అధికారులతో జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేసి ప్రతి పక్షం రోజులకు ఒకసారి సమీక్షించనున్నట్లు తెలిపారు.ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ, కుటుంబ సంక్షేమం తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఉల్లాస్ పథకం లక్ష్యమన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ, జిల్లా సమైక్యలు సుదర్శన్ మూర్తి, సతీష్ కుమార్, వయోజన విద్య అనిల్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కార్తీక మాసం ఉత్సవాలు



కోహీర్, మేజర్ న్యూస్ : శ్రీ రాచణ్ణ స్వామి వారి దేవస్థానం బడంపేట గ్రామం కోహీర్ మండలం సంగారెడ్డి జిల్లాలో శనివారం కార్తీక మాసం ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా కోర్టు మేజిస్ట్రేట్ భవానీ చంద్ర ఆలయ మరియాదలతో పూర్ణ కుంభం స్వాగతం పలుకుతూ స్వామి వారికి రుద్రాభిషేకం అమ్మ వారికి కుంకుమార్చన నిర్వహించడం జరిగింది. ఆలయ మండపం లో గల నందీశ్వరుని విగ్రహం వద్ద కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం ప్రశాంత వాతావరణంలో గలదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప, ఆలయ కమిటీ సభ్యులు దయానంద్, శ్రీపాల్ ,అర్చకులు గ్రామ పెద్దలు రాచన్న, రమేష్, సంజీవు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**ప్రిన్సిపాల్ కె.స్రవంతి, అధ్యాపక బృందం**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి మండలం కొత్లాపూర్ గ్రామంలో గల శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే బీసి రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ బాల బాలికల గురుకుల పాఠశాల యందు చదివే విద్యార్థులకు దీపావళి కానుకగా తెలంగాణ గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రతి నెల అందజేసే కాస్మొటిక్ చార్జీలను 40 శాతానికి పెంచినందులకు గాను కోత్లాపూర్ విలేజ్ గురుకుల పాఠశాలలో కేక్ కట్ చేసి సిఎం రేవంత్ రెడ్డికి విద్యార్థుల పక్షాన అధ్యాపక బృందం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. స్రవంతి, వైస్ ప్రిన్సిపాల్ జి. మహేశ్వరి, అధ్యాపక బృందం అన్నపూర్ణ, హిమబిందు, అపర్ణ, మునియమ్మ మునీశ్వరి, స్వరూప, స్వప్న, అంబిక మరియు బాల బాలికలు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నాయకులను పరామర్శించిన

**ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో మాజీ కోఆప్షన్ సభ్యులు అమీనోదిన్ తల్లి అనారోగ్యంతో మరణించారు అదే గ్రామానికి చెందిన రాజు తండ్రి ఇటీవలే మరణించారు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడు వారికి మనోధైర్యాన్ని ఇవ్వాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విఠల్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ భూపాల్, రాజు, రఘునాథ్ రెడ్డి, కిరణ్ ఉన్నారు.